క్లుప్తంగా

వలంటీర్ల రాజీనామా

అచ్చంపేట: కోనూరు గ్రామానికి చెందిన ఆరుగురు వలంటీర్లు బుధవారం రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో పి.కుసుమకుమారికి అందజేశారు. రాజీనామాలు చేసినవారిలో వేమవరపు నాగరాజు, గుంటుపల్లి వెంకట అవినాష్, డి.బాలచటేశ్వర రావు, దర్శి ప్రశాంత్‌కుమార్, కొమ్మవరపు ఆదియ్య, ఆవుల రామకృష్ణ ఉన్నారు.

వైద్యశాల ఆవరణలో పోలీసుల బందోబస్తు

సత్తెనపల్లి: హోమ్ ఓటింగ్ ప్రక్రియలో భాగంగా ముప్పాళ్ల మండలం మాదలలో వైఎస్సార్ సీపీ శ్రేణుల పై టీడీపీ నాయకులు రాళ్లతో దాడి చేసిన నేపథ్యంలో పట్టణం లోని ఏరియా వైద్యశాల వద్ద ఇరు పార్టీల నాయకులు బుధవారం పెద్ద ఎత్తున మొహరించారు. ఈ నేపథ్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. క్షతగాత్రులను పరామ ర్శించేందుకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఏరియా వైద్యశాలకు రావడంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

వైఎస్సార్ సీపీ విజయాన్ని కాంక్షిస్తూ..



సత్తెనపల్లి: సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్ కుమార్ యాదవ్ గెలుపును కాంక్షిస్తూ పట్టణంలోని 30వ వార్డులో బుధవారం వైఎస్సార్ సీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టోను వివరించారు. ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లనూ ఫ్యాన్ గుర్తుకు వేయాలంటూ అభ్యర్థించారు. ఈవీఎమ్‌లో మొదటి బటన్ నొక్కి అంబటి రాంబాబు, డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో 30వ వార్డు పార్టీ ఇన్‌చార్జ్ ఉల్లంఘుల.ప్రసాద్‌బాబు, వెలుగురు శరత్ బాబు, కోడిరెక్క దేవదాస్, జూపల్లి పాల్, హైదరాబాద్ సుభాని, షైర్ల జగదీష్, వలి, తలమాల రత్నబాబు, పూర్వపు వలంటీర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి టీడీపీ కుటుంబాలు

ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ సమక్షంలో చేరిక

పెదకూరపాడు: మండల పరిధి జలాల్ పురం గ్రామానికి చెందిన 10 టీడీపీ కుటుంబాలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పాయి. ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో బుధవారం ఆయా కుటుంబాల ప్రతినిధులు చేరారు. అలాగే పొడపాడు లో టీడీపీకి చెందిన పది కుటుంబాలు ఎమ్మెల్యే నంబూరు సోదరుడు రఘునందనరావు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ బాట పట్టగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

సీఎం జగన్ తోనే మైనారిటీలకు మేలు

ముస్లిం సోదరుల ఆత్మీయ సమావేశంలో హఫీజ్ ఖాన్

క్రోసూరు: చంద్రబాబు ముస్లింలను కేవలం ఓటుబ్యాంకుగా చూస్తున్నారని, వారికి మంచి జరగాలంటే సీఎం జగన్ వల్లే సాధ్యమని కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ అన్నారు. క్రోసూరులో ముస్లిం సోదరుల ఆత్మీయ సమావేశంలో పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తో కలిసి పాల్గొన్నారు. చంద్రబాబు ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగా చూశారన్నారు. ఐదేళ్లలో సీఎం జగన్ ముస్లిం మైనారిటీలకు ఎంతో మంచి చేశారన్నారు. అమ్మఒడి, ఆసరా, చేయూత వంటి పథకాలతో ఆర్థిక స్వావలంబన కల్పించారన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో ముస్లిం మైనారిటీలు సీఎం జగన్ కు అండగా నిలవాలని కోరారు. పెదకూరపాడు నియోజకవర్గంలో ముస్లిం సోదరుల అభ్యున్నతికి ఎమ్మెల్యే శంకరరావు మంచి కృషి చేశారన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి శంకరరావు ను, ఎంపీ అభ్యర్థిగా అనిల్ కుమార్ యాదవ్ ను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జమీలా గఫూర్, సయ్యద్ అబ్దుల్‌రహీం, డాక్టర్ షరీఫ్ , గుడిపాడు ఎంపీటీసీ జానీబాషా, పలువురు ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

విజయ వీచికలు..

ఈ రాజమార్గాలు

- సాకారమౌతున్న ప్రధాన రహదారులు
- హామీ నెరవేర్చిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు
- ఫలించిన నిరంతర కృషి
- రూ.148కోట్లతో అమరావతి-బెల్లంకొండ రహదారి
- రూ.70కోట్లతో మాదిపాడు వద్ద కృష్ణా నదిపై వంతెన
- రూ.44కోట్ల రూపాయలతో అమరా వతి-తుళ్లూరు రోడ్డు పనులు ప్రారంభం



అమరావతి నుంచి బెల్లంకొండ డబుల్ రోడ్డు నిర్మాణ దృశ్యాలు

ఇదిగో..మార్పు

అమరావతి : పెదకూరపాడు నియోజవర్గ ప్రజలు మూడు దశాబ్దాల నిరీక్షణ నాలుగేళ్లలో సాకారమైంది. అమరావతి నుంచి బెల్లంకొండ అడ్డరోడ్డు వరకు డబుల్ రోడ్డు నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. 2019 ఎన్నికల ప్రచారంలో ప్రజలకిచ్చిన హామీల్లో ఒకటైన అమరావతి నుంచి క్రోసూరు మీదుగా బెల్లంకొండ అడ్డరోడ్డు వరకు రోడ్డు నిర్మాణం పూర్తిచేసి ప్రజలకు అంకితం చేస్తానని ఎమ్మెల్యే నంబూబు శంకరరావు ప్రజలకిచ్చిన హామీని పట్టాలెక్కించారు. హామీ మేరకు ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి సహకారంతో నేడు ఈరోడ్డు పనులు వేగంగా శరవేగంగా సాగుతున్నాయి.

రెండు రాష్ట్రాల మధ్య రవాణాకు రాజమార్గం

అమరావతి, పెదకూరపాడు, క్రోసూరు, అచ్చంపేట మండలాల ప్రజలు పల్నాడుకు వెళ్లాలన్నా, అలాగే తెలంగాణా రాజధాని హైదరాబాద్‌కు ప్రయాణించాలన్నా ఈ రహదారే ప్రధానం. సమయం, ధనం, దూరాభారం నుంచి ప్రయోజనం పొందే అవకాశం ఉంది. అలాగే పల్నాడు నుంచి, తెలంగాణలోని నల్గొండ జిల్లా నుండి నాపరాయి, సిమెంట్ రవాణాకు. తెలంగాణాతో, అంధ్రాలోను పలుజిల్లాల్లో డిమాండ్ ఉన్న అమరావతి ఇసుక రవాణాకు ఈ మార్గం ఎంతగానో ఉపకరిస్తుంది.

నాణ్యతకు పెద్దపీట

రోడ్డు నిర్మాణంలో అడుగడుగునా నాణ్యతా ప్రమాణాలకు ప్రాధాన్యమిస్తున్నారు. అలాగే భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని రోడ్డుకిరువెపులా ఆరు అడుగుల వెడల్పు పెంచారు.అమరావతి నుంచి బెల్లంకొండ వరకు సుమారు 60కిపైగా కల్వర్టులను భవిష్యత్‌లో వరదనీరు రోడ్డు పైకి రాకుండా నాణ్యతతో నిర్మిస్తున్నారు.

పెరిగిన భూముల ధరలు

ఈ రోడ్డు మంజూరయిందనే ప్రకటన వెలువడిన నాటి నుంచి నియోజక వర్గంలోని రహదారి వెంట పొలాల ధరలు పెరుగుతున్నాయి. ప్రస్తుతం అమరావతి, క్రోసూరు మండలాల పరిధిలో నిర్మాణం కాబోయే ఈ రహదారి వెంబడి భూములు కొనటానికి ఆసక్తికనబరుస్తున్నారు. గుంటూరు, సత్తెనపల్లి, నరసరావుపేట, పిడుగురాళ్ళ ప్రాంతాల వారు ముందుకు వస్తుండటంతో ధరల్లో పెరుగుదల కనిపిస్తుంది. గతంలో రోడ్డు వెంట ఉండే భూమి ఎకరా రూ. 40లక్షల రూపాయల ధర ఉంటే ప్రస్తుతం రూ. 70 క్షల మేర పలుకుతుంది. రోడ్డుకు దూరంగా ఉన్న భూముల ధరల్లోనూ పెరుగుదల కనిపిస్తోంది. నాడు ఎకరా రూ.25 లక్షలుంటే, ప్రస్తుతం రూ. 40 లక్షల వరకు ధరపలకటం విశేషం

నిధుల మంజూరు ఇలా

సుమారు 50 కిలోమీటర్లకు పైగా నిర్మిత మయ్యే ఈ రహదారి అంచనా వ్యయం రూ.148.95 కోట్లుగా నిర్ధారించారు. ఇందులో నాబార్డు ద్వారా గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధుల కింద రూ. 100.68 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వాటాధనం కింద రూ.48.26 కోట్ల రూపాయలు మంజూరు చేయటం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా, ఆర్థిక అనుమతులు లభించడంతో ప్రస్తుతం రోడ్డు నిర్మాణం జరుగుతుంది. అలాగే ఈ రహదారి నిర్మాణంలో గ్రామాల పరిధి వరకు సిమెంటు రోడ్లను వేస్తున్నారు.

పెదమద్దూరు వాగుపై హైలెవల్ వంతెన

మండలంలో గతంలో నరుకుళ్ళపాడు వద్ద మేళ్ళవాగు, ఎంద్రాయి వద్ద కొండవీటివాగు పొంగి పొర్లి పదుల సంఖ్యలో ప్రాణాలు పోయాయి. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి చొరవతో రెండు వాగులపై హైలెవల్ బ్రిడ్జిల నిర్మించారు. మండలంలో పెదమద్దూరు వద్ద లోలెవల్ బ్రిడ్జిపై వర్షాకాలంలో సుమారు నాలుగైదు సార్లు వరదనీరు పొంగి విజయవాడకు అమరావతికి రాకపోకలు నిలిచిపోయేవి. ఈనేపథ్యంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పరిస్థితి సీఎం జగన్ మోహన్ రెడ్డికి వివరించారు.అమరావతి నుంచి తుళ్లూరు వరకు రోడ్డు నిర్మాణానికి రూ.44 కోట్ల రూపాయలు మంజూరు చేయించారు. అందులో భాగమే పెద్దమద్దూరు వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం. ఈ వంతెన నిర్మాణ పనులతో పాటు తుళ్లూరు వరకు ఉన్న కల్వర్టుల నిర్మాణం జోరుగా సాగుతోంది.



మాదిపాడు వద్ద కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణ స్థలం

ప్రజల రవాణా అవసరాలు, వాహనాల రాకపోకలు పెరిగినప్పటికీ అమరావతి -బెల్లంకొండ రహదారి అలానే ఉండిపోయింది. ఇరుకైన రహదారి కావడం , ప్రమాదాలు చోటుచేసుకోవడంతో ఈ మార్గాన ప్రయాణమంటేనే బెదిరిపోయే పరిస్థితి. 35ఏళ్ళుగా పలు రాజకీయపార్టీలు, మంత్రులు, శాసనసభ్యులు ఈ రోడ్డు గురించి ప్రసంగాలు, వాగ్దానాలకే పరిమితమయ్యారు. కానీ కార్యాచరణ కలగానే మిగిలిపోయింది. ఈ పరిస్థితిని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు గుర్తించారు. శాసనసభ్యుని హోదాలో నిరంతరం ఆయా శాఖల అధికారులు, మంత్రులకు వివరించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని కలిసిన ప్రతి సందర్భంలో ఈ రహదారి ప్రస్తావనే తీసుకువచ్చేవారు. పట్టు వదలని విక్రమార్కునిలా సాధించారు.అయితే 2020లోనే పూర్తి కావాల్సిన ఈ రహదారి కరోనా కారణంగా జాప్యం జరిగింది

ఎమ్మెల్యే నంబూరు చొరవతో..

అనూహ్యం.. మాదిపాడు వంతెన సాకారం

కృష్ణాజిల్లా, పల్నాడు జిల్లాలను కలుపుతూ కృష్ణానదిపై వంతెన నిర్మిస్తే సౌకర్యవంతంగా ఉంటుందని ఆయా జిల్లాల ప్రజలు అనుకునేవారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పట్టుదలతో ప్రజల ఆశలను నిజం చేశారు. నాబార్డు నిధులుతో రూ.65 కోట్ల రూపాయలతో నిర్మించేందుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. ప్రస్తుతం డీపీఆర్ దశ దాటి భూమి పరీక్షల స్థాయిలో పనులు జరుగుతున్నాయి. ఈ వంతెన అందుబాటులోకి తెలంగాణ కు దూరం తగ్గుతుంది. గతంలో అమరావతి నుంచి వెళ్లాలనుకుంటే సతెనపల్లి చేరుకుని అక్కడి నుంచి పిడుగురాళ్ల మీదుగా వెళ్లాలి. కానీ ఇప్పుడు మాదిపాడు వంతెన పూర్తయితే జగ్గయ్యపేట మీదుగా వెళ్లవచ్చు. ఇలా చేయడం వల్ల సుమారు 50 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది.

ప్రమాదాలు తగ్గాయి.. భూముల ధరలు పెరిగాయి



ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పట్టుదలతో రోడ్డు వేయించడం అభినందనీయం.ఏళ్లుగా సింగిల్ రోడ్డు కారణంగా ప్రతి రోజూ ఏదోచోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉండేవి. ఇకపై అలాంటివాటికి ఆస్కారం తక్కువ. రోడ్డు అభివృద్ధితో పొలాల ధరలు పెరిగాయి.

–జెట్టి నాగరాజు, జూపూడి, అమరావతి మండలం

ప్రజలందరికీ ఉపయోగపడేలా



అమరావతి నుంచి బెల్లంకొండఅడ్డరోడ్డు వరకు రూ. 148 కోట్లతో రెండు లేన్ల రహదారి నిర్మాణం, రెండు జిల్లాలను కలుపుతూ మాదిపాడు వద్ద కృష్ణానదిపై రూ. 70కోట్ల తో బ్రిడ్జి నిర్మాణపనులు ప్రారంభమవటం ఆనందంగా ఉంది. ఈ అభివృద్ధి జగనన్న సహకారంతో సాధ్యమయింది. మాదిపాడు బ్రిడ్జి పనులు డీపీఆర్‌లు, టెండర్ ప్రక్రియ పూర్తయి సాయిల్ టెస్టులు జరుగుతున్నాయి. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చా.ఈ స్థాయి అభివృద్ధికి కారకులైన సీఎం జగన్ మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు. ఎమ్మెల్యేగా పెదకూరపాడు ప్రజలు ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

–నంబూరు శంకరరావు, పెదకూరపాడు శాసనసభ్యుడు

క్రోసూరు వ్యాపార కేంద్రంగా మారే అవకాశం



అమరావతి నుంచి బెల్లంకొండ వరకు రెండు లేన్ల రహదారి వేయడం వల్ల నియోజక ర్గానికి మధ్యలో ఉన్న క్రోసూరు మండలం మంచి వ్యాపార కేంద్రంగా మారే అవకాశముంది. తద్వారా ఉపాధి, ఉద్యోగావకాశాలు లభిస్తాయి. గత పాలకుల నిర్వాకంతో అభివృద్ధిలో వెనుకబడిన పెదకూరపాడు నియోజవకవర్గం ఐదేళ్లలో శరవేగంగా పురోగమించింది. ఇదో శుభపరిణామం.

ఓ.వి రామిరెడ్డి, విశ్రాంత ఎంఈఓ, దిదుగు, అమరావతి మండలం

అడ్డంకులు తొలగినట్లే



గతంలో ఏడాదికి రెండు సార్లు వరదలు వచ్చేవి. ఆ సమయంలో ఊళ్లోంచి ఎటూ కదల్లేని పరిస్థితి. ఎంతో మందికి మా కష్టాలు చెప్పాం. కానీ ఫలితం శూన్యం. నంబూరు శంకరరావు ఇక్కడ వంతెన కడతానని మాటిచ్చారు. మాట ప్రకారం వంతెన పనులు జరుగుతున్నాయి. బ్రిడ్జి పూర్తయితే పెదమద్దూరు గ్రామస్తులకు, అమరావతి నుంచి విజయవాడకు వెళ్ళే వాహనాలకు అడ్డంకులు తొలగినట్లే.

రమావత్ రామకృష్ణనాయక్, పెదమద్దూరు అమరావతి మండలం

అభివృద్ధికే పట్టం కట్టండి



పెదకూరపాడు : నియోజకవర్గంలో గత ఐదేళ్లలో చోటుచేసుకున్న అభివృద్ధిని చూసి ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సతీమణి వసంతకుమారి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పెదకూరపాడు ఎస్సీ కాలనీలో బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఈమేరకు ఆమెకు స్థానికుల నుంచి అపూర్వ ఆదరణ లభించింది. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పెదకూరపాడు నియోజకవర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో ఆసుపత్రులు, పాఠశాలలు, రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, దేవాలయాలు నిర్మించారని, పలు రహదార్లను అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తు కే వేయాలని ప్రజలను ఆమె అభ్యర్థించారు.

వైఎస్సార్ సీపీకే శాలివాహనుల మద్దతు

–వైఎస్సార్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రాజవరపు శివనాగేశ్వరరావు

సత్తెనపల్లి: ఈ ఎన్నికల్లో శాలివాహనుల సంపూర్ణ మద్దతు వైఎస్సార్ సీపీకే అని పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ న్యాయవాది రాజవరపు.శివనాగేశ్వరరావు స్పష్టం చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక 139 బీసీ కులాలను 56 కార్పొరేషన్లుగా ఏర్పాటు చేసి కుమ్మర శాలివాహన కార్పొరేషన్‌కు మండెపూడి పురుషోత్తంను ఛైర్మన్‌గా నియమించారన్నారు. తెలుగు మహిళా కవయిత్రి మొల్ల జయంతిని మార్చి 13వ తేదీన ఏటా ఏపీ ప్రభుత్వం నిర్వహించేలా జీవో జారీ చేశారన్నారు. ఈ తరహాలో కుమ్మర శాలివాహనుల అభివృద్ధికి నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి .. నేడు ఆయన తనయుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి శాలివాహనులంతా అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

అంబటి తనయ మనోజ్ఞ ప్రచారం



సత్తెనపల్లి: ప్రగతి ఫలాలు కొనసాగాలంటే వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ సీఎం కావాలని మంత్రి అంబటి రాంబాబు తనయ డాక్టర్ అంబటి మనోజ్ఞ అన్నారు. సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి , తన తండ్రి అంబటి రాంబాబు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్ విజయాన్ని కోరుతూ పట్టణంలోని 17, 18 వార్డులలో బుధవారం ప్రచారం చేపట్టారు.

కూటమికి ఓటమి భయం పట్టింది

- మంత్రి అంబటి రాంబాబు
- పెదనెమలి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం
- ఘన స్వాగతం పలికిన ప్రజలు, పార్టీ శ్రేణులు



పెదనెమలిపురిలలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి అంబటి

రాజుపాలెం: కూటమికి ఓటమి భయం పట్టుకుంది. ఈ సారి కూడా అధికారంలోకి రాకపోతే కొడుకు లోకేశ్ భవితవ్యం అంధకారమౌతుందని అడ్డదారిలో అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. ఈ నేపథ్యంలో ప్రజలు కూటమి నేతలకు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కొటనెమలిపురి, పెదనెమలిపురి, శ్రీనివాస్‌నగర్‌లలో మంత్రి అంబటి స్థానిక నాయకులతో కలసి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కోటనెమలిపురిలో అంబటికి అపూర్వ ఆదరణ లభించింది. స్థానిక మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు. తీన్మార్ డప్పులు, డీజేలతో గ్రామం జగన్ నామస్మరణతో మారుమోగింది. ప్రచార రథంపై గ్రామంలోని ప్రధాన వీధుల్లో అంబటి పర్యటించారు. పెదనెమలిపిరి, శ్రీనివాస్‌నగర్‌లలో ప్రచారం విజయవంతంగా సాగింది. ఎండ తీవ్రతను సైతం లెక్కచేయకుండా పిల్లలు ,వృద్ధులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల మెరుగైన జీవనానికి భరోసా కల్పించేలా సీఎం జగన్ మేనిఫేస్టోను రూపొందించారన్నారు. సంక్షేమ సారథి జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తే సంక్షేమం కొనసాగుతుందని, పింఛన్లు నేరుగా ఇంటికే వస్తాయని తెలిపారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో రెండు అమూల్యమైన ఓట్లను ఎమ్మెల్యేగా తనకు, పార్లమెంట్ పరిధిలో అనిల్ కుమార్ యాదవ్ కు ఫ్యాన్ గుర్తుపై వేసి విజయమందించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు పడాల శివారెడ్డి, మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరిచంద్రమౌళి, జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీతశ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ బాసు లింగారెడ్డి, జిల్లా మహిళ అధ్యక్షురాలు డాక్టర్ గీతా హాసంతి, మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మర్రి సుబ్బారెడ్డి పెదనెమలిపురి సర్పంచ్ కొర్రకూటి వెంకాయమ్మశ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ తోట మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

బీసీలంతా జగనన్నను గెలిపించాలి

- నంబూరు శంకరరావు,అనిల్ కుమార్ యాదవ్‌కు బ్రహ్మరథం పట్టిన ప్రజలు
- నాయకులలో ఆనందం కార్యకర్తలలో ఉత్సాహం



కార్యకర్తలకు అభివాదం చేస్తున్న అనిల్‌కుమార్ యాదవ్, నంబూరు శంకరరావు

అమరావతి: బీసీల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధిగా భావించి వారికి రాజకీయ సాధికారతను కల్పించిన సిఎం జగన్‌మోహనరెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాల్సి భాధ్యత బీసీలపై ఉందని నరసరావుపేట ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి. అనిల్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. అమరావతిలో ఏర్పాటు చేసిన ర్యాలీలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావుతో అయన పాల్గొన్నారు. ఈసందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ సీఎం జగన్ ఆశీస్సులతో పల్నాడు జిల్లాకు వచ్చానని , జగనన్న నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. సీఎం జగన్ కు బీసీలకు ప్రాధాన్యమిస్తున్నారనడానికి 13 ఎంపీ స్థానాల కేటాయింపే నిదర్శనమన్నారు. ఇకపై పల్నాడు జిల్లానే తన సొంత ప్రాంతంగా భావించి.. ఇక్కడే ఉంటానని, సొంత బిడ్డలా ఆదరించాలని కార్యకర్తలను కోరారు. ఢిల్లీలో కూడా జగనన్న గళం వినిపిస్తానన్నారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకుఒక ఓటు, ఎంపీగా తనకు ఒక ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు.

జగన్ బీసీలను గుండెల్లో పెట్టుకున్నారు : ఎమ్మెల్యే నంబూరు

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తే, సీఎం వైఎస్ జగన్ గుండెల్లో పెట్టుకొని రాజ్యాధికారం ఇచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. యువకుడైన అనిల్ కుమార్ యాదవ్ సుదీర్ఘ కాలం రాజకీయాలు చేస్తాడని ఆయనని గెలిపిస్తే పెదకూరపాడు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో పెదకూరపాడు నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ జెండా ఎగిరేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. 30 ఏళ్లలో జరగని అభివద్ధిని సీఎం వైఎస్ జగన్ ఆశీస్సులతో ఐదేళ్లలో చేసి చూపించి, ధైర్యంగా ప్రజలను ఓటు అడుగుతున్నానన్నారు.

ఆశీర్వదించండి..మరింత అభివృద్ధి చేస్తా

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

పీసపాడు, పారుపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



పీసపాడు(క్రోసూరు): ఐదేళ్లలో అభివృద్ధి చేసిన తనను ప్రజలు ఆదరించి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని ప్రగతిబాట పట్టిస్తాననిని పెదకూరపాడు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరు మండలం పీసపాడు,పారుపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈమేరకు స్థానికులనుంచి నంబూరుకు అపూర్వ ఆదరణ లభించింది. బాణసంచా, పూలవర్షంతో స్వాగతం పలికారు. వందలాదిగా తరలివచ్చి తమ మద్దతు తెలిపారు. మళ్లీ జగన్ సీఎం కావాలని ఎమ్మెల్యేగా శంకరరావు గెలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సహకారంతో ప్రతి గ్రామంలో సచివాలయం, సీసీ రోడ్లు నిర్మించామన్నారు. ఇంటింటికి కుళాయిల ద్వారా సురక్షిత మంచినీరు అందించేందుకు జలజీవన్ మిషన్ పనులు చేపడుతున్నామన్నారు. నిన్నటివరకు వాలంటీర్లను తిట్టిన చంద్రబాబు.. ఇప్పుడు వారికి జీతాలు పెంచుతామని చెబుతుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబుకు అధికారం కట్టబెడితే జన్మభూమి కమిటీల అరాచకాలు ప్రారంభమవుతాయన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాజధానిలో ఒక్క కంపెనీ తీసుకురాని చంద్రబాబు ఇప్పుడు పెదకూరపాడులో ఐటీ కంపెనీ తెస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను, ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ ని గెలిపించాలని కోరారు.

వైఎస్సార్సీపీలోకి క్రోసూరు టీడీపీ నాయకుడు

క్రోసూరుకు చెందిన టీడీపీ నాయకుడు 13వవార్డు మెంబర్ గోకనా శ్రీనివాసరావు వైఎస్సార్సీపీలో చేరారు. ఎర్రబ్రాలేనికి చెందిన జనసేన నాయకులు నీరుకొండ రామారావు కుటుంబ సభ్యులు, 88 తాళ్లూరుకు చెందిన టీడీపీ నాయకుడు కొజ్జా నాగేశ్వరరావు(బుజ్జి) వైఎస్సార్సీపీలో చేరారు. వీరంతా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో చేరగా సాదరంగా ఆహ్వానించారు.

ప్రశాంతంగా హోమ్ ఓటింగ్ ప్రక్రియ

సత్తెనపల్లి: నియోజకవర్గంలో హోమ్ ఓటింగ్ ప్రక్రియ బుధవారం ప్రశాంతంగా జరిగింది. నియోజకవర్గంలోని సత్తెనపల్లిటౌన్, సత్తెనపల్లి రూరల్, ముప్పాళ్ళ, రాజుపాలెం, నకరికల్లు మండలాల్లో 133 మందికి 107 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. దివ్యాంగులు 130 మందికి 115 మంది ఓటు వేశారని సత్తెనపల్లి ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి వి.మురళీకృష్ణ తెలిపారు. హోమ్ ఓటింగ్ ప్రక్రియను జిల్లా ట్రైనీ కలెక్టర్ ఆర్.కల్పశ్రీ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

ముప్పాళ్ళ: మండలంలో బుధవారం నిర్వహించిన హోంఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. ముప్పాళ్ళ, మాదల గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రక్రియను తహసీల్దార్ సింగారావు పరిశీలించారు. 72 మంది హోంఓటింగ్ వినియోగించుకోవాల్సి ఉండగా మొదటి రోజు 54 మంది ఓటేశారని తహసీల్దార్ తెలిపారు. సెక్టోరల్ ఆఫీసర్లుగా జయరామిరెడ్డి, రూపవతి వ్యవహరించారు.

వైఎస్సార్ సీపీలోకి వలసలు..

సత్తెనపల్లి: సత్తెనపల్లి మండలం గోగులపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నుంచి నలుగురు నాయకులు ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఈమేరకు వారు బుధవారం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబు సమక్షంలో చేరారు.

FORMAT C-1
(for candidate to publish in Newspapers, TV)
Declaration about Criminal Cases

Name and address of the candidate : **AMBATI RAMBABU, S/o. AVSR Anjaneyulu, Door No:4-20-28/2, Siddardha Nagar, Guntur**
Name of Political Party : **Yuvajana Sramika Rythu Congress Party**
(Indipendent Candidates should write "Independent" here
Name of Election Election for mamber of Legislative Assembly of A.P.2024 'Name of Constituency 98, Sattenapalli
I, Ambati Rambabu (name of candidate), a candidate for the above Mentioned election, declare for public Information the following details About my criminal antecedents.

S. No	Pending Criminal Cases			Details about cases on convicting for criminal offences	
	Name of Court	Case No. and Status of case	Section(s) of Acts concerned and brief description of offence(s)	Name of court & date(s) of order(s)	Description of offence(s) punishment imposed
1	I Add_Junior Civil Judge, Sattenapalli	8/2023 of Sattenapalli Town P.S 16.01.2023 Under Investigation	Punishable Under section 5 of Prize Chits & Money Circulations Schemes (Banning Act 1978 r/w 156(3) of Cr.PC. The Complaint alleged that the candidate has print & Adevortise, sell the barned lottery tickets in sattenapalli constituancy for getting wrongful gain	Nil	Nil

Sd/- **AMBATI RAMBABU**